ప్రజాశక్తి
గురువారం 6 ఫిబ్రవరి 2025
8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా

ఎంఎల్‌సి ఎన్నికల వేడి !



- నామినేషన్లకు సన్నాహాలు
- వివిధ సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు
- వివాదాస్పదంగా కూటమి నేతల వ్యవహార శైలి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి


శాసన మండలి ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఈనెల 27వ తేదీన ఎంఎల్‌సి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల బరిలో ప్రధానంగా ప్రజా సంఘాలు బలపరిచిన ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థిగా ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, కూటమి పార్టీల అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ దిగుతున్నారు. ఈమేరకు ప్రజాసంఘాలు, కూటమి పార్టీల నుంచి ప్రకటనలు వెలువడ్డాయి. ఈ ఇద్దరి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈనెల 7న ఆలపాటి రాజేంద్రప్రసాద్, 10న కె.ఎస్.లక్ష్మణరావు నామినేషన్లు వేయడానికి సన్నాహాలు ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. పట్టభద్రుల ఓటర్ల వద్దకు ప్రచారాన్ని తీసుకెళ్లడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మరోపక్క ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఆయా జిల్లాల యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాలు విడుదల చేయడంతోపాటు 177 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణాజిల్లాలో మొత్తం 63,143 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయి. వీరిలో పురుషులు 35,343 మంది, మహిళలు 27,796 మంది, ఇతరులు నలుగురు ఉన్నారు. మచిలీపట్నం రెవెన్యూ డివిజన్లో 28, గుడివాడ రెవెన్యూ డివిజన్లో 23, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్లో 25 చొప్పున మొత్తం 76 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 78,238 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 45,540 మంది, మహిళలు 32,685 మంది, ఇతరులు 13 మంది ఉన్నారు. జిల్లాలో మొత్తం 101 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

లక్ష్మణరావుకు ప్రజా సంఘాల మద్దతు

ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావుకు వివిధ ప్రజా సంఘాలు మద్దతుగా నిలుస్తున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, నిరుద్యోగ, రైతు, కౌలు రైతు, చేనేత, స్కీం వర్కర్లు తదితర సమస్యలను మండలిలో ప్రస్తావించడం, ఆయా తరగతుల ఆందోళన పోరాటాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతుగా నిలిచిన సందర్భాలను పలు ఆత్మీయ సమ్మేళనాల్లోనూ, ప్రచారంలోనూ ముందుకు తీసుకెళుతున్నాయి. ఆయా తరగతుల మద్దతు కోరుతున్నాయి.

వివాదాస్పదంగా కూటమి నేతల సమ్మేళనాలు

దీనికి భిన్నంగా కూటమి నేతల ఆత్మీయ సమ్మేళనాలు సాగుతున్నాయి. అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. కొంత వివాదంగానూ మారుతున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సమస్యల ప్రస్తావనకు దూరంగా ఉంటున్నారు. విజయవాడ మెడికల్ (మిగతా 2లో)


మాట్లాడుతున్న జగన్మోహనరెడ్డి, సమావేశానికి హాజరైన వైసిపి నేతలు, కార్పొరేటర్లు

అధైర్యపడొద్దు...

- పార్టీ అండగా ఉంటుంది
- మాజీ సిఎం జగన్మోహనరెడ్డి
- విజయవాడ నగర వైసిపి నేతలు, కార్పొరేటర్లతో సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ

పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దని వైసిపి అధినేత, మాజీ సిఎం వై.ఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైసిపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన బుధవారం విజయవాడ నగరంలోని వైసిపి నేతలు, కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి, ప్రతిపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ తరుణంలో పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దని, అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ మంత్రి (మిగతా 2లో)

లేబర్ కోడ్‌లపై తీవ్ర ఆగ్రహం


కొండపల్లిలో నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల నిరసనలు

వార్తలు 6లో

సకాలంలో చలానా చెల్లించని

141 వాహనాలు సీజ్

వాహనదారులు నిబంధనలు పాటించాలి : సిపి

ప్రజాశక్తి-విజయవాడ

సకాలంలో చలానా చెల్లించని 141 వాహనాలను సీజ్ చేసినట్లు విజయవాడ నగర పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులు నిబంధనలు పాటించకపోతే జరిమానా తప్పదని హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి గతేడాది డిశంబర్ 19 నుంచి వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. చాలా మంది ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించకుండా, ఈ-చలానాలు కట్టకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేస్తున్నారని త ఎలిపారు. ఈ నెల 3, 4 తేదీల్లో 90 రోజులపైన జరిమానా కట్టకుండా ఉన్న 141 వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. వాహనదారులు వెంటనే పరివాహన యాప్ ద్వారా గానీ, మీ సేవలో గానీ వెంటనే జరిమానా కట్టి పెండింగ్ లేకుండా చూసుకోవాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

ఎంఎల్‌సి ఎన్నికల వేడి !

అసోసియేషన్ హాలులో మంగళవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనమే దీనికి అద్దం పట్టింది. 'అధికారంలో ఉన్నాం... ఎలాగైనా ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించుకోవాలి, అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడానికి సిద్ధపడే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెడికల్ లీవ్‌లు మంజూరు చేయిస్తాం, నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేసినా మీపై ఎటువంటి చర్యలూ ఉండవు, అధికారులతో ముందే చెప్పి ఉంచాం, సమస్య ఎదురైతే మా దృష్టికి తీసుకురండి, ప్రచార కాలంలో మీ జీతాల మొత్తానికి పారితోషికాల రూపంలో సొంతంగా చెల్లిస్తాం' అని ఉమ్మడి రాష్ట్రంలో ఎన్‌జిఒ నేతగా ప్రాచుర్యం పొంది.. ఎంఎల్‌సగా కూటమి ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న నేత బాహాటంగానే ప్రకటించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సమస్యలు, డిఎ బకాయిలు వంటి సమస్యలను ప్రస్తావించిన వారు ఆ నేత సమాధానం విని అవాక్కయినట్లు తెలిసింది. "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు నెలవారీ జీతాలు ఇవ్వడానికే ప్రభుత్వానికి కష్టంగా ఉంది, వేతనాలకు నెలకు రూ.5,500 కోట్లు చెల్లించాలి, ఒక్కసారిగా చెల్లించడానికే ప్రభుత్వానికి కష్టంగా ఉంది, ఎర్న్ లీవ్‌లు, పెండింగ్ డిఎలు తదితర ఆర్థిక పరమైన అంశాలను ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎక్కడా ప్రస్తావించవద్దని హెచ్చరించినట్లు సమచారం. ఈ సమయంలోనే కూటమి అభ్యర్థికి మద్దతిస్తున్న రెండు ఉద్యోగ, ఉపాధ్యాయ యూనియన్ల నేతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. "ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి నీవు మద్దతు ఇస్తావు" అంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకున్నట్లు సమాచారం. ఇంతా చేసి కూటమి అభ్యర్థి ఆ సమ్మేళనానికి వచ్చేసమయానికి హాలులో ఉన్న వారిలో మూడొంతులు మంది వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది.

రేషన్ పంపిణీపై నిరంతర తనిఖీలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్ట అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రేషన్ దుకాణాలు, ఎంఎల్‌ఎస్ పాయింట్లను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. బుధవారం ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు తీరుతెన్నులు, చేపట్టాల్సిన తనిఖీలు, ఉల్లంఘనలపై కేసుల నమోదు తదితర అంశాలపై పౌర సరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. విసి అనంతరం కలెక్టర్ లక్ష్మీశ పౌర సరఫరాల అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 957 రేషన్ దుకాణాలను, ఏడు ఎంఎల్‌ఎస్ పాయింట్లలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలన్నారు. పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు ప్రతినెలా 20 దుకాణాలను తనిఖీ చేయాల్సిందేనని.. అదేవిధంగా తహసీల్దార్లు నెలకు అయిదు దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. పౌర సరఫరాల డీఎం, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎంఎల్‌ఎస్ పాయింట్లను తనిఖీ చేయాలన్నారు. 2024, జులై నుంచి డిసెంబర్ వరకు 6ఏ కేసులు 119 నమోదయ్యాయని, ఇకపైనా క్రియాశీలంగా వ్యవహరిస్తూ ఉల్లంఘనలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాసు, డీఎస్‌వో ఎ.పాపారావు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు...

వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్ఏ మల్లాది విష్ణు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజా రెడ్డి, కార్పొరేషన్లో ఆపార్టీ కార్పొరేటర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ముందుగా మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జగన్, వైసిపి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలకే కూటమి ప్రభుత్వం పాలనా పరంగా ఘోరంగా విఫలమైందన్నారు. ఈ వైఫల్యాన్ని వైసిపి శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో వైసిపి నేతలు, కార్యకర్తలపై దాడులు పెరిగిపోతున్నాయని, అయినా ఏ ఒక్కరూ కూడా భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు పార్టీ తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ

రెడ్ సర్కిల్ వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సత్వరమే పూర్తి చేయాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రెడ్ సర్కిల్, మధురానగర్ గుణదల సెంటర్, గుణదల రైల్వే స్టేషన్, న్యూ రాజరాజేశ్వరి పేట, కొత్త వంతెన ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రెడ్ సర్కిల్ వద్ద పర్యటించి, జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కొత్త లైన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒక కోటి 99 లక్షల వ్యయంతో జరుగుతున్న యూజీడి కొత్త లైన్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యు జి డి పనులు చేసేటప్పుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, నీరు పొంగి బయటకి రాకుండా చర్యలు తీసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం కొత్త వంతెన వద్ద పాడైపోయిన మాన్ హెూల్ మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తరువాత రైల్వే, వివిధ శాఖల సమన్వయంతో రానున్న నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జ ప్రాంతాలైన మధుర నగర్, గుణదల సెంటర్, గుణదల రైల్వే స్టేషన్, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



మార్చిలో తెలుగు మహాసభలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర రాజధాని రాయపూర్‌లో వచ్చే నెల 8, 9 తేదీల్లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రస్థాయి తెలుగు మహాసభలు నిర్వహించనున్నట్లు మహాసభల కన్వీనర్ ఎల్.రుద్రమూర్తి తెలిపారు. విజయవాడలోని ప్రపంచ తెలుగు రచయితల మహాసభల కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నిర్వాహకులు మహాసభల వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రుద్రమూర్తి మాట్లాడుతూ భిలాయి స్టీల్ ప్లాంట్ నిర్మాణ దశ, రైల్వే విస్తరణ సమయంలో ఉపాధి కోసం తెలుగువారు ఛత్తీస్‌గఢ్ వచ్చారని, అలా వచ్చిన వారిలో ఉత్తరాంధ్ర, ఒంగోలు, నెల్లూరు, గోదావరి జిల్లాలకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. ఈ సభలకు ఛత్తీస్‌గఢ్‌లోని వివిధ జిల్లాల్లో నిర్వహిస్తున్న తెలుగు సంఘాల ప్రతినిధులు, భాషాభిమానులు మూడు వేల మంది వరకు హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్ తెలుగు మహా సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.గణేష్, కార్యవర్గ సభ్యులు కొండప్ప వెంకటరావు, ప్రపంచ తెలుగు రచయితల మహాసభల గౌరవాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్, ప్రధాన కార్యదర్శి డా. జి వి పూర్ణచందు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బాణావతు రమణ** W/o: **బాణావతు రాము, వయస్సు:** 43సం॥లు, **వృత్తి:**గృహిణి, **నివాసం:** ఇం.నెం. 3-58రు, వీరుల్లపాడు గ్రామం మరియు మండలం, యన్.టి.ఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

__షెడ్యూలు ఆస్తి:__ యన్.టి.ఆర్ జిల్లా, శ్రీ కంచికచర్ల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, వీరుల్లపాడు మండలం, వీరుల్లపాడు గ్రామపంచాయితీ ఏరియాలోని వీరుల్లపాడు గ్రామము తాలూకా సర్వే నెం. 117/3Dరు దాఖలా, **డాక్యుమెంట్ : 8600/2024,** 177 చ॥గ॥ల స్థిరాస్థి నివేశన స్థలము అందున డోర్ నెం. 3-58 రు, అసిస్మెంట్ నెం.63 గల ఆర్‌సిసి డాబా ఇంటికి హద్దులు : **తూర్పు:** రోడ్డు, **దక్షిణము :** తుపాకుల మాధవరావు గారి ఇల్లు, **పడమర :** వట్టికొండ వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **ఉత్తరము :** రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **యండ్రాతి సత్యవతి** భర్త: యండ్రాతి దావీదు, వయస్సు: 49 సం॥, నివాసం:ఇ.నెం. 3-212రు, వైరా రోడ్డు, జగజ్జీవన్‌రావు కాలనీ,మక్కపేట, వత్సవాయి మండలం,యన్.టి.ఆర్ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్ ॥డి॥, వారి ఇలాకా వత్సవాయి మండలం, మక్కపేట గ్రామపంచాయితీ ఏరియాలో చేరిన మక్కపేట గ్రామ సర్వే నెం. 142/1, రు దాఖలా చ॥గ॥ 193.6లు, స్థిరాస్తి నివేశన స్థలము, **డాక్యుమెంట్ నెం.118 /2025** సదరు స్థలములో గల రేకుల షెడ్డుతో కూడియున్న ఆర్‌సిసి డాబా యింటికి హద్దులు : **తూర్పు:**గుడేటి బాబు గారి ఇల్లు మరియు యండ్రాతి మధార్ గారి ఆస్థి, **దక్షిణము:** యండ్రాతి దేవానందం గారి ఇల్లు, **పడమర :** వెంకటేశ్వరరావు గారి ఇల్లు, **ఉత్తరం :**సిసి రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి,అడ్వకేట్
ఖమ్మం, సెల్ :9848022542

IN THE COURT OF THE 9TH DISTRICT JUDGE :: KRISHNA AT :: MACHILIPATNAM
A.S.No. 109 / 2024

Between
Vaddi Kameswara Rao ... Appellant.
AND
Pandeswara Vijayalakshmi & others ... Respondents

To, 3rd Respondent
The Sale Officer,
The Machilipatnam Co-operative Urban Bank Ltd., Khojjilipet, Machilipatnam.

Please take notice that the above appeal filed against you and others in the above court is posted to 4.3.2025 for your appearance. Appear in person or through Advocate on 4.3.2025 by 10.30 AM before the above court. Else the matter will be decided in your absence.

Machilipatnam,
Date

G.Srinivas,
Advocate for Appellant
Machilipatnam

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు ముత్యంగారి సుధాకర్, తండ్రి : శ్రీనివాసులు, హిందువు, వయస్సు 44 సం॥లు, నివాసం : 22-7/3, సాయి దీపిక రెసిడెన్సీ, టిఎఫ్-1 4వ అంతస్తు, బల్లెంవారి వీధి, వికాస్ స్కూల్ ఎదురు, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ వారి సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింటు ప్రసాదంపాడు నుంచి రామవరప్పాడు పంచాయతీ ఆఫీసు వద్ద గల విఆర్‌ఓ గారిని కలువుటకు తేది : 1-2-2025న పంచాయతీ ఆఫీసుకి వచ్చి విఆర్‌ఓ గారిని కలిసి రెవెన్యూ సంబంధించి పలు పనులు ముగించుకొని తిరిగి ప్రసాదంపాడు ఇంటికి వెళ్ళి వారి బ్యాగను సరిచూసుకొనగా, శింగరాయకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చెందిన క్రయ దస్తావేజు 1092/2007 కనపడకుండా పోయినది. చుట్టుపక్కల విచారించినా ఫలితం లేదు. కావున వెంటనే నా క్లయింటు పటమట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయటం జరిగినది. పైన పేర్కొన్న దస్తావేజు 1092/2007 ఎవరికైనా దొరికిన యెడల దిగువ అడ్రసునకు సమాచారం ఇవ్వగలరు. లేనియెడల సదరు డాక్యుమెంటును అడ్డుపెట్టుకొని నేటి నుండి వారం రోజులు లోగా వచ్చు క్లెయిమ్‌లు, జప్తులు నా క్లయింటును ఏమాత్రం బైండు చేయజాలవు.

ఇట్లు
SRM ఛాంబర్ ఆఫ్ లా
కిరణ్‌బాబు తగరం,
అడ్వకేట్,
భారత్ గ్యాస్ ఆఫీసు రోడ్డు, ఎల్ఐసి కాలనీ, ఐటిఐ కాలేజీ ఎదురు, విజయవాడ.
సెల్ : 6300114939

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), నూజివీడు వారి కోర్టులో
ఐ.ఏ.నెం.229/2018 ఇన్
ఇ.పి.నెం.68/2015 ఇన్
ఓ.యస్.నెం.52/2012

బిట్వీన్ :
ఓరం రమాదేవి ...పిటీషనర్
మరియు
1.బొప్ప పాండు రంగారావు
2.మసనం స్వాతి ...రెస్పాండెంట్స్

టు :
2వ రెస్పాండెంట్ :
శ్రీమతి మసనం స్వాతి, భర్త శ్రీధర్, వయస్సు 36 సం॥లు, డోర్‌నెం.12-72, తారకరామానగర్, మైలవరం గ్రామం, మైలవరం మండలం, కృష్ణాజిల్లా. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబరు ఇ.ఏ.229/2018లో 2వ రెస్పాండెంట్ అయిన మీరు పైన పేర్కొనిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా ది.**10-03-2025**వ తేదీన వున్నది. సదరు తేదీన ఉదయం 10-30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగాని, లేదా మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.

శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారముగా
నూజివీడు **కలపాల వెంకట చలపతిరావు**
ది.05-02-2025 పిటీషనర్ తరపు న్యాయవాది

దస్తావేజులు పోయినవి

పమిడిముక్కల మండలం, మేదూరు గ్రామ కాపురస్తులు వీర్ల నాంచారయ్య గారి కుమారుడు వీర్ల ఉమామహేశ్వరరావు అను నా యొక్క ఆర్.ఎస్. నెం. 168/1లోని 0.50 గల లింకు దస్తావేజులు నెం. 1724/2001 పోయినవి. మేదూరు గ్రామం నుండి బైకు మీద వస్తుండగా జారిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పోలీస్‌స్టేషన్‌లో గానీ ఈ క్రింది అడ్రస్‌లో గాని ఇవ్వగలరు.

ఇట్లు
వీర్ల ఉమామహేశ్వరరావు,
తండ్రి : నాంచారయ్య,
మేదూరు గ్రామం, పమిడిముక్కల మండలం,
కృష్ణాజిల్లా. ఫోన్ : 96522 19030

SUMMONS NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS), AT: NALGONDA DISTRICT.
A.A.C.F.NO/MNL/NLG/ 396 OF 2024

Between:
M/s. KAPIL CHITS (KOSTA) PVT.LTD.,. KODAD Branch, Represented by its Legal Officer, Sri M. Narsimha Raju
...DISPUTANT

V/S

1. Mettela Narsimha Rao, S/o. Chinna Kotaiah, Aged About: 70 Years, Occ: Business, R/o. H.No. 3-121. Ward-9, Gundavari Bazar, Nehruchowk, Jaggayyapet, Krishna District.
2. Seelam Satya Keerthy, S/o. Dasaradha Ramaiah, Aged About 57 Years, Occ: Asst Manager, R/O.7-1-37(5), Kirlampudi Layout, China Waltheru, Visakapatnam.
3. Thavidisetty Bhima Sankara Rao, S/o. Seetha Ramanjaneyulu, Aged About 66 Years, Occ: Business,R/O. 9-124, Pottisreeramulu Street, Jagayyapet, Krishna District
4. Sreeram Badri Narayana, S/o. Kasi Viswanadham, Aged About 75 Years, Occ: Business, R/O. H.No. 6-9, Seetha Rampuram, Jaggayyapet, Krishna District.
5. Sarnala Suresh Kumar, S/o. SV Krishna Rao, Aged About 43 Years, Occ; Business, R/o. H.No.3- 6/1, Nallajerla Road, Opp: MICRO Towers, Tadepally Gudem.
6. Sri Rama Krishna General Stores, Occ: Business, R/o. H.No. 3-131, Near Nehru Park, Jaggayyapet, Krishna District
7. Eslavath Bhadru, S/o. Bichya, Aged About: 45 Years, Occ:Branch Manager, R/o. H.No. 4-113/5/F,Mamatha Complex, Opp: Govt Hospital Main Road, Kodad, Nalgonda.
8. Adoori Swapna, W/o. Sri Srinivas Reddy, Aged About: 30 Years, Occ: Branch Manager, R/o. H.No. 4-113/5/F, Mamatha Complex, Opp: Govt Hospital Main Road, Kodad, Nalgonda.
.....Opponents

Whereas the above-named disputant has made an application for reference of dispute with regard to nonpayment of subscription U/s 32 of Chit Funds Act, 1982 and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act 1982 for the chit Series FKDT01P-47 which was sanctioned bearing Previous sanction Order No.520/2008-2009 and Date on.25-11-2010 to be examined under the provisions of section 64 of Chit Funds Act 1982. As on the date of filing disputed claim is Rs.7,326/- you are hereby directed to appear before before Deputy Registrar of Chit/Arbitrator, Nalgonda District Registrar Office, Muncipal Complex, Nalgonda Town & District, in person or counsel duly on **19-02-2025** at 11.00 A.M in to show cause why th application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed. The case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR
NALGONDA DISTRICT
DISTRICT REGISTRAR OFFICE
MUNCIPAL COMPLEX, NALGONDA.

స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కృష్ణా జిల్లా పోలీసు వారు అందిస్తున్న ఈ సేవలను వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ. ఆర్.గంగాధరరావు సూచించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సెల్ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తుల ఫిర్యాదుల ఆధారంగా ప్రత్యక్ష పర్యవేక్షణలో ఐటీ కోర్ సిబ్బంది, సీ సీ ఎస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేశామన్నారు. అందులో భాగంగా తొలి విడతలో చోరీకి గురైన 45 లక్షలు విలువ కలిగిన 392 సెల్ ఫోన్లు ఎం ఎం టి ఎస్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అందించామన్నారు. అదేవిధంగా రెండో విడతలో సుమారు 36 లక్షల రూపాయల విలువ చేసే 310 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. వీటిలో గుడివాడ సిసిఎస్ ద్వారా 175, పెనమలూరు సిసిఎస్ ద్వారా 83, బందరు సిసిఎస్ ద్వారా 52 సెల్ఫోన్లను రికవరీ చేసి మొత్తంగా 310 సెల్ఫోన్ల భాదితులకు అందించా మన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వివి నాయుడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ, సి సి ఎస్ ఇన్స్పెక్టర్స్ రమణమ్మ, గోవిందరాజులు, కె. ప్రసాద్, ఐటి కోర్ ఎస్ఐ వి. వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కెసిపిలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి



మృతుడు సురేంద్రబాబు

ప్రజాశక్తి ఉయ్యూరు : కేసీపీ చక్కెర కర్మాగారానికి ట్రాక్టరుతో చెరకు తీసుకు వచ్చిన యువకుడు అనుమానాస్ప దస్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారు జామున జరిగింది. ఉయ్యూరు పట్టణ పోలీసుల వివరాల ప్రకారం మానికొండ గ్రామానికి చెందిన మన్నే సురేంద్రబాబు (21) మంగళవారం రాత్రి కేసీపీ కర్మాగారానికి మానికొండ నుంచి సొంత ట్రాక్టరుపై చెరకు తీసుకువచ్చి కర్మాగార బళ్లదొడ్డిలో సీరియల్లో ఉంచి తోటి డ్రైవర్లతో కలసి నిద్రించాడు. కొంత సమయమైన తరువాత అందులో కొందరికి సీరియల్ రాగా ట్రాక్టర్లు తీసుకుని కర్మాగారంలో దిగుమతి చేసేందుకు వెళ్లారు. మరి కొద్దిసేపటికి సురేంద్రబాబు సీరియల్ రాగా నిద్రలేచి మూత్ర విసర్జనకు వెళ్లి తిరిగి ట్రాక్టరు వద్దకు వస్తు కాలికి ఎదురుదెబ్బతగిలి క్యూలైన్కు సంబంధించి సైడ్ బేకర్ దిమ్మపై పడిపోయాడు. చెస్ట్ మీద కన్పించని గాయమై శ్వాసతీసుకోలేని పరిస్థితిలో ఉన్న అతనిని అక్కడ ఉన్న డ్రైవర్లు 108లో ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్గం నిమిత్తం మార్చురీకి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విశ్వనాథ్ తెలిపారు.

న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయింపు

సురేంద్రబాబు దిమ్మపై పడి దెబ్బతగిలి చనిపోలేదని, ఎవరో కొట్టి చంపి ఉంటారని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు బుధవారం మధ్యాహ్నం కేసీపీ కర్మాగారం గేటు ఎదుట ఆందోళన చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కంకిపాడు సీఐ పెన మలూరు సీఐ వెంకటరమణ, పట్టణ ఎస్సై విశ్వనాథ్ కేసీపీ అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామన్న హామీతో ఆందోళన విరమించారు.

అనాథ పిల్లలకు కొత్త జీవితాన్ని అందించండి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఏ అనాథ బిడ్డ తల్లిదండ్రులు, కుటుంబం లేకుండా ఉండకూడదని, అలాంటి పిల్లలకు కొత్త జీవితాన్ని అందించేందుకు సహృదయులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌లోని తన చాంబర్లో శిశు గృహ మచిలీపట్నంలో ఉంటున్న బాలుడిని కారా (సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) ద్వారా జిల్లా బాలల రక్షణ విభాగం (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వాసులు నోటం రవి, ఉషా దంపతులకు దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలుడితో సరదాగా సంభాషించారు. బాలుడుని బాగా చూసుకొని, మంచిగా చదివించాలని దత్తత తీసుకున్న జంటకు సూచించారు. బాలుడిని దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చిన వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎం ఎన్ రాణి, డిసిపిఓ మోనిషా, సి డబ్ల్యు సి చైర్ పర్సన్ సువార్త, పిఒ ప్రశాంతి, ఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ అధికారికి సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి. కృష్ణనాయక్‌కు విద్యుత్ ఉద్యోగులు బుధవారం ఘనంగా సత్కరించారు. డివిజన్ స్థాయిలో ఉత్తమ అధికారిగా గణతంత్ర దినోత్సవం రోజున మచిలీపట్నంలో జిల్లా కలక్టర్నుంచి ప్రశంస పత్రం అందు కున్న సందర్భంగా గండిగుంట లైన్మేన్ ఎం సుబ్రమణ్యం, షిఫ్ట్ ఆపరేటర్లు జగదీష్, ఆం జనేయులు, విజయప్రసాద్ తదితరులు సత్కరించి అభినందనలు తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించి లబ్ది చేకూర్చాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై వైద్య ఆరోగ్య, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనారిటీ సంక్షేమ శాఖలు, విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు వయోవద్దుల సంక్షేమం, మహిళా అభివద్ధి శిశు సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, మున్సిపాలిటీ తదితర శాఖల అధికా రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగిన కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై సమీక్షకు కొనసాగింపుగా ఈ సమావేశం నిర్వహించి పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అదేవిధంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు అనేక ఉపకారవేతనాలు (స్కాలర్‌షిప్‌లు) ఇస్తూ చేయూతను అందిస్తోందన్నారు. ఆయా పథకాలకు అర్హులను గుర్తించి వారికి లబ్ది చేకూర్చాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, అదేవిధంగా విదేశీ విద్యను అభ్యసించే వారికి ఆర్థిక సాయం, విద్య కోసం అవసరమైన వారికి తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు అందించే పథకాలు, స్వయం ఉపాధి కోసం పీఎం ముద్రా యోజన రుణాలు వంటి ఎన్నో పథకాలు ఉన్నాయని, వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్ శర్మిష్ట, ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్ రాణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కామరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ముగిసిన ఎడ్యుకేషన్ ఫెయిర్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలోని నవభారత్ హై స్కూల్‌లో రెండో రోజు బుధవారం ఎడ్యుకేషన్ ఫెయిర్ విశేషంగా ఆకట్టు కుంది. ముఖ్యఅతిథిగా హాజరైన జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అన్నీ చాలా అద్భుతంగా ఉన్నాయని వారిని అలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించారు. లయన్స్ జిల్లా 316డి నాయకులు లయన్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నాయకులు లయన్ అనుమాటి చెన్నయ్య లయన్ సుధాకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ నానారావు, షేక్ ఇమామ్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ జాకిరా సుల్తానా ఉపాధ్యాయులు పాల్గొన్నారు



ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకిస్తున్న చిన్నారులు

జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో చోరీ


ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రిజిస్ట్రేషన్ కోసం తెచ్చుకున్న మూడు లక్షల నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహ రించిన సంఘటన బుధవారం జిల్లా కేంద్రమైన మచిలీ పట్నం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మచిలీపట్నంకు చెందిన చలమలచెట్టి సుధాకర్ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఇతనికి స్థానిక వలంద పాలెంలో కొంత ఖాళీ స్థలం ఉండగా ఈ స్థలాన్ని వేరే వారికి అమ్మడానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు మచిలీపట్నం లోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి తన వాహనంలో వచ్చాడు. వాహనాన్ని కార్యాలయ ఆవరణలో ఉంచి కార్యాలయంలోకి వెళ్లి వచ్చి చూసేసరికి కారు అద్దాలు పగిలిఉండడంతోపాటు కారులో ఉన్న మూడు లక్షల రూపాయల నగదు కూడా కనిపించకుండా పోయాయి. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సిసి టీవీ ఫుటేజ్ పరిశీలించి క్లూస్ టీంని రంగంలోకి దించారు.



ఆధారాలు సేకరిస్తున్న అధికారులు

గుండెపోటు నివారణపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి : గుండె సమస్య ఉపశమనం కోసం ఉపయోగించే తేనెక్టెప్లస్ ఇంజెక్షన్‌పై చల్లపల్లి సామాజిక వైద్యశాలలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మెడిసిన్ విభాగం డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ రూ.45 వేల విలువ చేసే తేనెక్టెప్లస్ ఇంజక్షన్ ఆసుపత్రిలో అందుబాటులో ఉందన్నారు. ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు ఎక్కువగా నమోదవుతున్న కారణంగా వాటిని నివారించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఖరీదైన ఇంజక్షన్ సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. అకస్మాత్తుగా గుండె నొప్పి వచ్చిన వారికి ఈ ఇంజక్షన్ ఇస్తే గంట వరకు సురక్షితంగా ఉంటారని, ఆ సమయంలో వారికి మెరుగైన చికిత్స అందించి మరణం నుంచి కాపాడవచ్చ న్నారు. ఇప్పటివరకు చల్లపల్లి ప్రభుత్వాసుపత్రిలో 12 మందికి ఈ ఇంజక్షన్ ఇచ్చి పెద్ద ఆసుపత్రికి తరలించడం ద్వారా వారి ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్చార్జి సూపరిడెంట్ డా.శ్రీనివాసరావు, డా. ఉమా మహేష్, వైద్య సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



చల్లపలిలో అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డా. అవినాష్

ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండల కేంద్రం గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెకు భరోసా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సూపరిండెంట్ డాక్టర్ వి నరేంద్ర తెలిపారు. బుధవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను ఆసుపత్రి వైద్య బందంతో కలిసి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు లక్షణాలు ఉన్న వారిని ఛాతి నొప్పి వచ్చిన గంట వ్యవధిలో ఆసుపత్రికి తీసుకువచ్చినట్లైతే వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని, ఈ వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగించు కోవాలని కోరారు. కార్యక్ర మంలో ఆసుపత్రి వైద్యులు ఏండి కెప ఖాన్, హరిరంగప్రసాద్, ఇనాయత్ అలీ,పి భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో గుండెపోటు ప్రధమ చికిత్సకు అవసరమైన ఇంజక్షన్ అందుబాటులో ఉన్నట్టు వైద్యశాల సూపరింటెండెంట్ మురళీ తెలిపారు. వైద్యశాల ఆవరణలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉయ్యూరు, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని వైద్యశాల అభివద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సామాజిక వేడుకలు

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి అంగన్వాడీ కేంద్రంలో సామాజిక వేడుకలు నిర్వహణలో భాగంగా ఎర్లీ చైల్డ్‌హుడ్‌కేర్ అండ్ ఎడ్యుకేషన్ దే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు వయస్సు తగ్గ బరువు, ఎత్తు మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లల, తల్లులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై ప్రజా సంఘాల నిరసన

పలుచోట్ల బడ్జెట్ ప్రతులు దహనం

ప్రజాశక్తి - నందిగామ, మైలవరం, వత్సవాయి : రైతులను, కార్మికులను, సామాన్యులను దగా చేసే కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం ఎన్‌టిఆర్ జిల్లాలో పలుచోట్ల ఆందోళనలు నిర్వహించారు. నందిగామలో ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, సిఐటియు ఆధ్వర్యాన నందిగామ, మైలవరం, వత్సవాయిల్లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన చేపట్టారు. ఈసందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ఉపాధి హామీ పనులకు భారీగా కోత విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కె.గోపాల్, ఎర్ర శ్రీనివాసరావు, చెరుకుమల్లి పిచ్చియ్య, గుమ్మల్ల ఏడుకొండలు, కర్రి వెంకటేశ్వరరావు, సయ్యద్ ఖాసిం, మున్సిపల్ కార్మికులు చలికేటి నరేష్ పాల్గొన్నారు.



నందిగామలో నిరసన

మైలవరంలో....

సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యాన మైలవరం నూజివీడు రోడ్డులోని జెండా చెట్టు వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో కార్మికులకు, రైతులకు, పేద మధ్యతరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు రావుల సుబ్బారావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు చంటి, శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అబ్రహం, సుబ్బారావు పాల్గొన్నారు.



మైలవరంలో బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న దృశ్యం



వత్సవాయిలో ప్రతులు దహనం చేస్తున్న దృశ్యం

వత్సవాయిలో

మండల కేంద్రమైన వత్సవాయి గాంధీ బొమ్మ సెంటర్లో బడ్జెట్‌ను ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండేపూడి చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కార్పొరేట్ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో ఎంఎస్‌పి కోసం కనీసం మూడు చట్టాలను అమలు చేయాలని రైతులు ఆందోళన చేస్తుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, కంచర్ల కొండయ్య, రైతు సంఘం నాయకులు గంగుల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, వెంకటరత్నం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలంలోని స్థానిక రైతు సేవ కేంద్రం వద్ద సమాచార హక్కు చట్టం 2005పై మండల స్థాయి అవగాహన సదస్సు విస్సన్నపేట వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శశికళ అధ్యక్షతన జరిగింది. సమాచార హక్కు చట్టం 2005 గురించి మండల వ్యవసాయ అధికారి జి.రాజ్యలక్ష్మీ గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు రైతులకు అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్లను, కాల పరిమితి, పెనాల్టీల గురించి వివరించారు. భారత రాజ్యాంగం, సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి భారత పౌరుడికి సమాచారం కోసం దరఖాస్తు చేసే హక్కు ఉందని అట్టి దరఖాస్తులను 30 రోజుల్లో సమాచారంతో సమాధానాన్ని అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

8న 'సుమమాల' మాలల వివాహ పరిచయ వేదిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 'సుమమాల' సేవా సంస్థ ఆధ్వర్యాన ఈనెల 8వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గుణదల ఇఎస్ఐ హాస్పిటల్ రోడ్ బస్టాప్ వద్ద 'మాలల వివాహ పరిచయ వేదిక' జరుగుతుందని ఉపాధ్యక్షులు, రిటైర్డు ప్రిన్సిపాల్ బెజ్జం జాన్‌రత్నం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాల సామాజిక తరగతిలోని క్రైస్తవ, హిందూ మతాలకు చెందిన అవివాహిత యువతీ యువకులు తమ తల్లిదండ్రులతో నేరుగా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. తమ అభిరుచులకు అనుగుణమైన కుటుంబంలో జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు సెల్ నెంబరు 9440545049 లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

గుణదల మేరీమాత నవదిన ప్రార్ధనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుణదల లూర్ధుమాత పుణ్యక్షేత్రం యాత్రికుల దీవెనల సిరిగా వెలుగొందుతోందని విజయవాడ మేత్రాసనం కతోలిక బైబిల్ విభాగ ప్రధాన కార్యదర్శి గొంతు పొలుగు కిరణ్ అన్నారు. గుణదల మాత మహోత్సవాల నవదిన ప్రార్ధనల్లో భాగంగా బుధవారం జరిగిన ఆరో రోజు నవదిన ప్రార్ధనలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన యాత్రికులకు సందేశమిస్తూ గుణదలమాత తిరునాళ్లలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం ప్రతిబింబిస్తాయని తెలిపారు. గుణదల మాత పుణ్యక్షేత్రానికి ఒక్క క్రైస్తవులే కాక అన్ని కులాలు, మతాలు సందర్శించి లూర్ధుమాత దీవెనలు పొందుతున్నారని అన్నారు. యాత్రికుల కోర్కెలు తీర్చేమాతగా మరియమాత యాత్రికులచేత కొనియాడబడుతుందని వివరించారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు స్వామి మాట్లాడుతూ కొండపైకి చేరుకోలేని వృద్ధులు, చిన్నపిల్లలు, వికలాంగుల కోసం ఉత్సవాల కార్యక్రమాలు తిలకించేలా డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యఅతిథి ఫాదర్ పొలుగు కిరణ్, మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ యేలేటి విలియం జయరాజు, డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్‌ఎస్సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితర గురువులు దివ్య సత్ప్రసాదంతో యాత్రికులతో కలిసి కొండపై లూర్ధుమాత వద్దకు చేరుకున్నారు. అనంతరం గురువులు 'సమిష్టి దివ్యపూజ' సమర్పించారు. యాత్రికులు, గురువులు ప్రపంచశాంతి కోసం, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో వికర్ జనరల్ పావర్ ఎం.గాబ్రియేలు, పాదర్యం.చిన్నప్ తదితర గురువులు, మరకన్యలు, యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రేపటి నుండి సుమధుర హాస్య నాటిక పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :

సుమధుర కళా నికేతన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 వ తేది నుంచి మూడు రోజుల పాటు హాస్యనాటిక పోటీలు జరుగుతాయని సుమధుర కళా నికేతన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎం. సి.దాస్ తెలిపారు. ఎం.జీ. రోడ్డులోని హోటల్ మినర్వాలో హాస్య నాటిక పోటీల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ సుమధుర కళా నికేతన్ 51 వ వార్షికోత్సవం సందర్భంగా 27వ హాస్య నాటిక పోటీలను నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి 25 నాటికలు రాగా వాటిలో నుండి ఏడు నాటికలను ఎంపిక చేశామని అన్నారు. ఎంపిక చేసిన వాటిని మూడు రోజులు జరిగే వేడుకలలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. పోటీలలో ప్రదర్శించిన ప్రతి నాటకానికి రూ.15 వేలు నగదు ప్రోత్సాహక బహుమతి, షీల్డ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నాటిక పోటీలలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానం సాధించిన వాటికి వరుసగా రూ.15 వేలు, రూ.12 వేలు, రూ.10 వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితో పాటు షీల్డ్ కూడా ఇవ్వనున్నామని అన్నారు. వీటితో పాటు ఉత్తమ దర్శకులు, ఉత్తమ నటులు, ఉత్తమ సంగీత దర్శకులకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 7 వ తేదీ సాయంత్రం రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ చైర్మన్ పి.శ్రీదేవి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సుమధుర కళా నికేతన్ అధ్యక్షులు సమంతపూడి నరస రాజు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.



హాస్య నాటిక పోటీల పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

11 నుంచి తిరుపతమ్మ తిరునాళ్ల

ప్రజాశక్తి - వత్సవాయి : ఈ నెల 11 నుంచి పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మతల్లి గోపయ్య స్వామి పెద్ద పెద్ద తిరునాళ్ల మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి ఒక ప్రకటనలో జిల్లా బోర్డర్లో, మండల మండల బోర్డర్లో, కటౌట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల నుండి ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయనతెలిపారు. 11న కళ్యాణ మహోత్సవం, దీక్షా స్వాముల ఇరుముడి సమర్పణ కార్యక్రమం, ఈ నెల 12న జలవిందుల కార్యక్రమం 13న ఉదయ పొంగళ్ళు అంక సేన, 14న దీవెన బండారు, 15వ తేదీన పూర్ణాహుతి కార్యక్రమం నెరవేస్తున్నట్లు యువ తెలిపారు. ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

నూతన ఆవిష్కరణలకు టింకరింగ్ ల్యాబ్‌లు దోహదం

ప్రజాశక్తి - తిరువూరు :

విద్యార్థులు నూతన ఆవిష్కరణలు తయారు చేయడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉపయోగపడతాయని జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ హుసేన్ అన్నారు. తిరువూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, శ్రీనిధి, సెయింట్ ఆన్స్ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను ఆయన బుధవారం పరిశీలించారు. అటల్ ఇన్నో వేషన్ మిషన్ ద్వారా ఏర్పాటైన ఈ ల్యాబ్‌లలో విద్యార్థులతో చేసే ఆవిష్కరణలు దేశాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని కేంద్రప్రభుత్వం ఆశిస్తోందన్నారు. ఒక్కోల్యాబ్‌కు ప్రభుత్వం రూ.22 లక్షలు మంజూరుచేస్తుందని, ఇందులో తొలివిడతగా రూ.12 లక్షల చొప్పున కేటాయించినందున ప్రయోగశాలలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని హుసేన్ సూచించారు. జిల్లాలో 17 అటల్ లింకరింగ్ ల్యాబ్స్ పనిచేస్తున్నాయని, వీటిలో తిరువూరు సెట్ ఆన్స్ స్కూలు, జాతీయస్థాయి ఇన్ స్పెయిర్ పోటీలకు ఎంపికైందని తెలిపారు. గతేడాది తిరువూరు గురుకుల పాఠశాలకు జాతీయస్థాయి అవార్డు లభించిందన్నారు. ప్రజలకు అవసరమైన శాస్త్రీ య ఆవిష్కరణలు చేసే పాఠశాలలకు మరిన్ని ప్రోత్సాహాలు కూడా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోటిరెడ్డి, శ్రీనిధి పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ వెంకట్ నారయణ తదితరులు పాల్గొన్నారు.



సాహిత్య తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

విజయవాడ : విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఉదయం 11 గంటలకు విరసం 25వ సాహిత్య తరగతులు కర్నూల్‌లో ఫిబ్రవరి 8,9 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా పోస్టరు, కరపత్రం ఆవిష్కరించారు. కవి ఖాదర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ 1970లలో విప్లవ రచయితల సంఘం ఆవిర్భవించినప్పటి నుంచి ప్రజల పక్షాన సాహిత్య రంగంలో పని చేస్తుందని అన్నారు. కర్నూల్ 25వ సాహిత్య పాఠశాలలో సంక్షోభం కాలంలో సాహిత్యకారుల పాత్ర అనే అంశంపై సదస్సు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరసవిల్లి కృష్ణ అధ్యక్షుడు విరసం, 'పుట్టుమచ్చ' కవిత్వ రచయిత ఖాదర్ మోహియుద్దీన్, రివేరా విరసం కార్యదర్శి, మందరపు హైమావతి ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక, పాల్గొన్నారు.



పెరిగిన ఛార్జీలతో
రిజిస్ట్రేషన్లు ఢమాల్

- వెలవెలబోతున్న గన్నవరం రిజిస్ట్రేషన్ కార్యాలయం
- ఒకేసారి 17 శాతం పెరుగుదల

ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జనాలు లేక వెలవెల పోతుంది. ఆదాయం భారీగా తగ్గిపోతుంది. ఇలాగైతే టార్గెట్లు రీచ్ అవలేమని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకోవడానికి ఒక్కసారిగా 17 శాతానికి పైగా చార్జీలు పెంచేసింది. ఈ ప్రభావం కొనుగోళ్ళ పై పడింది. భూములు, స్థలాలు కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. అంతకుముందు అగ్రిమెంట్లు రాసుకున్న ఇప్పుడున్న పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోలేమని అంటున్నారు. కొంతమంది ఇచ్చిన అడ్వాన్సులు వదిలేసుకునే పరిస్థితి కనిపిస్తుంది.

ప్రజాశక్తి-గన్నవరం

తూర్పు బైపాస్ పరిధిలోని భూముల్లో ఈ స్థితి నెలకొంది. ప్రభుత్వం తూర్పు బైపాస్ ను తాత్కాలికంగా పక్కన పెట్టడంతో అక్కడ భూములు కొన్న వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. కోట్ల రూపాయలు పెట్టి రిజిస్ట్రేషన్లు ఎలా చేయించుకోవాలి అంటున్నారు. ములిగే నక్క మీద తాటికాయపడినట్టుగా రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు వారికి ఇబ్బందిగా మారింది. మరోవైపు రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం కూడా తగ్గిపోతుంది. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని గ్రామాల్లో పెరిగిన చార్జీల వివరాలను పరిశీలిస్తే... అడవినెక్కలం రూ. 32 లక్షల నుంచి 36 లక్షలకు పెరిగింది. అజ్జంపూడి రూ. 29.70 లక్షల నుండి 34 లక్షలకు చేరింది. అల్లాపురంలో 27 లక్షల నుంచి 31 లక్షలకు, ఆముదాల పల్లిలో 13.80 లక్షల నుండి 16 లక్షలకు చేరింది.ఆత్కూరులో 44 లక్షల నుంచి 45 లక్షలకు,బీబీ గూడెంలో 61 లక్షల నుంచి 67 లక్షలకు, బల్లిపరులో 13 లక్షల నుంచి 16 లక్షలకు, బుద్ధవరంలో 50 లక్షల నుంచి 55 లక్షలకు రేట్లు పెరిగాయి. బూతిమిల్లిపాడు లో 26.40 లక్షల నుంచి 30 లక్షలకు, చిక్కవరంలో 13.80 నుంచి 16 లక్షలకు, చిన్న అవుటపల్లి లో 79 లక్షల నుంచి 85 లక్షల వరకు, ఎలుకపాడులో 13.80 నుంచి 16 లక్షలకు, గన్నవరంలో 87 లక్షల నుంచి 90 లక్షలకు ఎకరం రిజిస్ట్రేషన్ రేట్లు పెంచారు. గొరపాడు లో 13.80 నుంచి 16 లక్షలకు, గొలనపల్లిలో 18.70 లక్షల నుంచి 20 లక్షలకు,గోపవరపు గూడెంలో 13 లక్షల నుంచి 16 లక్షలకు, కేసరపల్లి లో 73 లక్షల నుంచి 80 లక్షలకు, కొండపావులూరులో 26 లక్షల నుంచి 28 లక్షలకు, మెట్లపల్లి, నాగవరప్పాడు, పొనుకుమాడు గ్రామాల్లో 13 లక్షల నుంచి 16లక్షలకు, పొట్టిపాడు లో 25 లక్షల నుంచి 29 లక్షలకు, పురుషోత్తపట్నంలో 62 లక్షల నుంచి 69 లక్షలకు, సూరంపల్లి లో 41 లక్షల నుంచి 45 లక్షలకు, తరి గొప్పలలో 15 లక్షల నుంచి 17 లక్షలకు, తెంపల్లిలో 27 లక్షల నుంచి 30 లక్షలకు, వెంకట నరసింహ పురంలో 15 లక్షల నుంచి 17 లక్షలకు రిజిస్ట్రేషన్ రేట్లు పెరిగాయి.ముస్తాబాద్ లో 51 లక్షల నుంచి 56 లక్షలకు,వీరపనేని గూడెంలో 12 లక్షల నుంచి 17 లక్షలకు,వెల్దిపాడులో 15 లక్షల నుంచి 16 లక్షలకు,వేంపాడులో 13 లక్షల నుంచి 16 లక్షలకు రేట్లు పెంచడం జరిగిందని అధికారులు తెలిపారు. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఈ ఏడాది టార్గెట్ రూ. 131.72కోట్లు ఇచ్చారు. గతేడాది 103 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో 131 కోట్ల ఆదాయం ఎలా అధిగమించాలని అధికారులు తలలు పట్టుకుంటున్నారు.



ఖాళీగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం సందర్శన


ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ కార్యాలయాన్ని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ బుధవారం సందర్శించారు. గీత కార్మిక కుటుంబాలకు మద్యం షాపులకు సంబంధించి సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు, ఆన్లైన్లో వచ్చిన వాటికి సంబంధించి రికార్డులను ఈసందర్భంగా పరిశీలించారు. దరఖాస్తులు ఇతర వివరాలను సీఐ శేషగిరిరావు ఆయనకు వివరించారు. గీత కార్మికులకు మద్యం షాపుల ధరఖాస్తులు, తదితర అంశాలపై కమిషనర్ పలు సూచనలు చేశారు.



దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక సంత రోడ్డులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి 72వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి,ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉత్సవాలను ప్రారంభించ నున్నారన్నారు. 8వ తేదీ తెల్లవారుజామున ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల నుండి యాత్రికులు సత్యనారాయణ వ్రతాలు నిర్వహించుకునేందుకు వచ్చే వందలాది మంది దంపతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 13న అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.



లక్ష్మణరావు గెలుపు అవసరం

- ఆత్మీయ సమావేశంలో ప్రజా,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు

ప్రజాశక్తి - గుడివాడ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల సంస్థలకు విశేషంగా రాయితీలు కల్పిస్తూ సామాన్యులపై భారాలు వేస్తున్న ప్రస్తుత తరుణంలో జరుగుతున్న శాసనమండలి ఎన్నికల్లో ప్రజల గళాన్ని వినిపించేందుకు పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు ముఖ్యమని కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎన్జీవోస్ ఎన్జీవో హోం లో లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు యుటిఎఫ్ జిల్లా నాయకులు నీలం ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ 30 లక్షల కోట్ల విలువైన ఆస్తులు కలిగిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పూర్తిగా ప్రైవేటీకరించే ఉద్దేశంతో నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడం ప్రజా ద్రోహం అన్నారు. పేద ప్రజానీకానికి అండగా ఉన్న ఎల్ఐసి ని ప్రైవేటీకరించి కార్పోరేట్ శక్తులకు విదేశీ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాన్ని ప్రజలందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలను మూసివేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్ని రంగాలలోనూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ప్రజా పోరాటాలకు మద్దతుగా నిలిచినందుకు తనపై ఐదు కేసులు పెట్టారని వాటిలో ఒక కేసు కొట్టి వేసిందన్నారు. తాను అరెస్టులకు కేసులకు భయపడనని జీవితాంతం ప్రజా సమస్యలపై నిబిడి పోరాడతానని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈనెల 10వ తేదీన గుంటూరులో జరగనున్న నామినేషన్ కార్యక్రమానికి ప్రజాసంఘాల కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల కార్మికుల ఉద్యోగుల రైతు వ్యవసాయ కార్మికుల సమస్యలపై శాసనమండలిలో చర్చించేందుకు కృషి చేస్తున్న లక్ష్మణరావు విజయమే ప్రజా విజయమని అన్నారు. లక్ష్మణరావు గెలుపు కోసం తామంతా నిర్విరామంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వ రరావు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు బి రమాదేవి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లికార్జునరావు, ఎల్ఐసి నాయకులు బి హరికృష్ణ, ఉపాధ్యక్షులు వై నరసింహారావు, సాహితీ స్రవంతి అధ్యక్షులు ఎల్ సురేంద్ర పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు



మాధవరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్

మృతుడి కుటుంబసభ్యులకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-పమిడిముక్కల : సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎక్కడ రాజీ లేకుండా పనిచేస్తోందని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం పమిడిముక్కల గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో ఇటీవల మృతిచెందిన రాజులపాటి మాధవరావు కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాధవరావుకు ఇరువురు కుమారులు కాగా పెద్ద కుమారుడు రాజులపాటి అంకబాబు పెద్దాపురంలో క్రైమ్ సిఐగా పనిచేస్తున్నారు. రెండవ కుమారుడు రాజులపాటి వెంకటప్పయ్య మంత్రి సుభాస్ వద్ద గన్మ్యాన్గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎంఎల్ఏ వర్ల కుమార్ రాజా, పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత, నీటి సంఘం అధ్యక్షులు నాదెళ్ల సుబ్రహ్మణ్యం, జక్కా శ్రీనివాసరావు, లింగమనేని రామారావు, కొల్లిపర బాబీ, గురువింద పల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు


ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజీఅండ్ఎస్జీఎస్ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ సీఈ సీ, ఎంఈసీ గ్రూపుల విద్యార్థులకు బుధవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. వివిధ కళాశాలలకు చెందిన 140మంది విద్యార్థులు టా లెంట్ టెస్ట్ కు హాజరయ్యారు. విశ్రాంత అధ్యాపకులు కె చంద్రశేఖర్రావు, ఎం రాఘ వేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధులుగా హాజరై విజేతలకు బహుమతులు అందచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, వాణిజ్యశాస్త్ర శాఖ అధిపతి ఎస్ వసంతరావు, అధ్యాపకులు వి గోపీచంద్, కిరణ్ కుమార్, స్వర్ణలత విద్యా ర్థులను అభినందించారు.



శిథిలావస్థకు చేరిన పవిత్రసంగమం ప్రదేశంలోని రెండు అంతస్తుల భవనం

అభివృద్ధికి నోచని హంసలదీవి సాగర సంగమం

ప్రజాశక్తి-కోడూరు : హంసలదీవిలో కృష్ణా సాగర సంగమ క్షేత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు.గత అయిదు సంవత్సరాలుగా పవిత్ర సంగమం వద్దకు ఎవరూ వెళ్లకుండా అధికారులు భద్రత పేరుతో ఆంక్షలు విధించడంతో ఆప్రాంత మంతా నిర్మానుష్యంగా మారింది. సంగమ ప్రదేశంలో నిర్మించిన రెండు అంతస్తుల భవనం శిథిలావస్థకు చేరింది. వివిధ దేవతా విగ్రహాలు, కృష్ణమ్మ పాదాలు పగుళ్లిచ్చాయి. అయినా అధికారులు పట్టించుకోలేదు. ఫిబ్రవరి 12వ తేదీన మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు సంగమ ప్రదేశంలో స్నానమాచరించేందుకు హంసలదీవి రానున్నారు. కానీ అధికారులు మాత్రం భద్రత పేరుతో పవిత్రసంగమాన్ని అనుమతించమని చెప్పడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. కనీసం పవిత్ర సంగమ విశిష్టతను కాపా డేందుకు భక్తుల మనోభావాలను గౌరవిస్తూ జల్లు స్థానాలైనా ఏర్పాటు చేయాలని భక్తులు ముక్తకంఠంతో కోరుచున్నారు.



ఆంక్షలు విధిస్తూ ఏర్పాటు చేసిన ప్రమాద హెచ్చరిక

లేబర్ కోడ్‌లపై తీవ్ర ఆగ్రహం

వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల నిరసనలు

ప్రజాశక్తి - విజయవాడ, ఇబ్రహీంపట్నం, వత్సవాయి :

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎన్‌టిఆర్ జిల్లాలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. విజయవాడ హనుమాన్‌పేట, ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి పారిశ్రామికవాడ, మండల కేంద్రమైన వత్సవాయి, విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యాన విజయవాడ హనుమాన్‌పేటలోని దాసరి భవన్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు కె.రవీంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని, కొత్తగా లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి పాత చట్టాలను తుంగలో తొక్కుతోందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకపక్షంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్‌బాబు, ఎఐయుటియుసి రాష్ట్ర అధ్యక్షులు కె.సుధీర్, సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ధనలక్ష్మి, కె.సుబ్బరావమ్మ, ఆర్.వి.నరసింహారావు, కెఆర్‌కె.మూర్తి, ఎఐటి యుసి రాష్ట్ర నాయకులు ఎస్.వెంకట సుబ్బయ్య, ఎఐయు టియుసి రాష్ట్ర అధ్యక్షులు కె.సుధీర్, ఎఐటి యుసి జిల్లా నాయకులు ఎస్.ఆంజ నేయులు, మూర్తి, రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర రావు, నాయకులు సీతారాములు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి పారిశ్రామికవాడలో

కొండపల్లి పారిశ్రామిక వాడలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి ఎమ్.మహేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి, లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాసి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి ఐడిఎ హెచ్‌పిసిఎల్ ఆయిల్ గ్యాస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు ఎస్.సుందరరావు, రాజశేఖర్ బాబు, నాయకులు శేఖర్, పిచ్చయ్య, శేషగిరి, బాలకృష్ణ, చెన్నారావు, రమేష్ పాల్గొన్నారు.

రామవరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద

విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



వత్సవాయిలో నిరసన తెలుపుతున్న దృశ్యం



విజయవాడ రూరల్ రామవరప్పాడులో నిరసన తెలుపుతున్న దృశ్యం

వత్సవాయిలో

సిఐటియు ఆధ్వర్యాన మండల కేంద్రమైన వత్సవాయిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసి పెట్టుబడిదారులకు పెద్దపీట వేయడానికే లేబర్ కోడ్‌లను కేంద్రం తీసుకొచ్చిందని, దీనిని అందరూ వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జానీ, ప్రసాద్, లూర్థు, వెంకటరమణ, కాజా, నాజ్, శ్రీనివాసరావు, కాసిం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులకోసం నీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామం దళిత పేద కుటుంబానికి చెందిన బండి రాజు ఇంటి దగ్గర డ్రైనేజీ పనులు నిమిత్తం తాగునీరు సరఫరా నిలిపివేసిన పంచాయితీ శాఖ అధికారులు, కక్షపూరితంగానే తాగునీటిని నిలిపారని చుట్టూ ఉన్న ప్రజలు వాపోయారు. ప్రత్యామ్నాయంగా తాగునీటి నీ అందించే ఏర్పాటు చేయని వైనం. విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు బుధవారం గ్రామానికి వెళ్లి గ్రామ నాయకులతో కలిసి బండి రాజు ఇంటి వద్ద సమస్యను పరిశీలించి, తాగునీటిని అందించకపోవడంపై ఖండించారు. వెంటనే గ్రామ సెక్రెటరీ సంధ్యాతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. సెక్రటరీ సంధ్య వెంటనే స్పందించి రెండు మూడు రోజుల్లో తాగునీటిని సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దేవాలయంలో జానపద నవయుగ కోలాటం

ప్రజాశక్తి వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో ఈ నెల 11,12,13 తేదీలలో జరిగే మెట్లోత్సవం కార్యక్రమంలో జానపద నవయుగ శ్రీ మణికంఠ కోలాటం మణికంఠ గురువు ఆధ్వర్యంలో కోలాటం తిరుమల తిరుపతి దేవస్థానంలో మణికంఠ కోలాట యాత్రిక బృందాలు పాల్గొనాలని దాస సాహిత్య ప్రాజెక్టు వారి అనుమతి మేరకు వారి ఆధ్వర్యంలో ప్రోగ్రాం లో పాల్గొనేందుకు పిలుపు వచ్చింది. గత నెలలో శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం, ఈ నెలలో పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం, జల బిందెలు మాడి వీధుల్లో వివిధ రకాల వస్త్రాధారణతో వినూత్న ప్రదర్శనలతో మణికంఠ కోలాటం కళాకారులు ప్రదర్శన నిర్వహించనున్నారు.

యుజిడి పనులను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గం లోని 25వ డివిజన్ కొత్త వంతెన సెంటర్ సీతారాంపురంలో బ్లాక్ ఐ పాడైయిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ దాదాపు 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత ఇప్పటికే నియోజకవర్గానికి 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. అందులో కొన్ని పనులు పూర్తి చేయబడ్డాయని, ఈరోజు 25వ డివిజన్లో ప్రజలకు సమస్యగా మారిన డ్రైనేజీ పనులను పర్యవేక్షించి బ్లాక్ అయిన మ్యాన్‌హోల్స్‌ని 18 అడుగులు లోతు గుంతలు తవ్వి కలెక్షన్స్ అందించడం వల్ల దిగువన ఉన్న పరిసర ప్రాంతాలకు ట్రైన్ వాటర్ వెళ్లే పరిస్థితి ఉందని అన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులుగా తన దృష్టికి వచ్చిన వెంటనే ఈ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారాన్ని తీసుకొని వచ్చి పరిసర ప్రాంతాల ప్రజలకు భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావతం కాకుండా చూడడం జరుగుతుందని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గాన్ని ఒక మోడ్రన్ నియోజకవర్గంగా తీర్చిదిద్ది సమస్యలు లేనటువంటి నియోజకవర్గంగా ఈ నగరాన్ని తీర్చిదిద్దు తామని ఉమ తెలిపారు. మహిళ నాయకురాలు మాచర్ల పావని, డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపినాథ్ తదితరులుపాల్గొన్నారు.



మామిడి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ప్రస్తుతం వాతావరణ రీత్యా మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని కష్టంగా ఉన్నా ఎన్నో దఫాలుగా మందులు పిచికారి చేస్తున్నా పూత రావడం కష్టమవుతుందని రైతులు వాపోతున్నారు. వచ్చిన పూత నుంచి పింద దశగా పింద నుంచి కాయగా మారడానికి ఎంతో కష్టంగా ప్రస్తుత మామిడి పరిస్థితులు ఉన్నాయి. వివిధ రకాల దశలలో పురుగుమందులు పిచికారీ చేయడం వల్ల మామిడి చెట్లు కూడా దెబ్బతినటం జరుగుతుంది. దీనివల్ల కొందరి రైతులు మామిడి పంటను వదిలి ఆ చెట్లను తీసివేసి ఇతర పంటలు వేసుకునే ఆలోచనలో ఇప్పటికే మొదలయ్యాయి. పలుచోట్ల మామిడి రైతులు మామిడి చెట్లను నరికివేసి మరొక ప్రత్యామ్నాయ పంటలను వేసుకుంటున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులకు తెలిపి వారిని ఫీల్డ్‌లోకి పంపించి పరిశీలించి తగు జాగ్రత్తలు చర్యలు రైతులకు తెలియపరిచి రైతులను ఆదుకోవాలని మామిడిపండును కాపాడాలని లేని పక్షాన ఎంతోకాలంగా ఇతర పంటల రైతులు ఆత్మహత్యలు చూశామని, ఇప్పుడు మామిడి రైతుల ఆత్మహత్యలు కూడా చూడాల్సిన పరిస్థితి వస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణార్జునరావు, భూషణం తదితరులు పాల్గొన్నారు.



మామిడి తోటను పరిశీలిస్తున్న రైతులు

నిరాశలో స్వర్ణలత

దక్కని నందిగామ మున్సిపల్ ఛైర్మన్ పదవి

ప్రజాశక్తి - నందిగామ :

చేతి దాక వచ్చిన నందిగామ మున్సిపల్ ఛైర్మన్ పదవి చేజారిందని టిడిపి 8వ వార్డు కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలతా మనోవేదన పడుతున్నారు. దీంతో ఆమె రెండు రోజుల్లో పలుమార్లు మనోవేదనకు గురయ్యారు. హైడ్రామా మధ్య ఉత్కంఠత రేపిన నందిగామ మున్సిపల్ ఛైర్మన్ పదవి అభ్యర్థి ఎంపికలో నలుగురు ఆశావహులలో ఈమె ఒక ఆశావహురాలు. అనేక మలుపులు తిరిగిన ఛైర్మన్ పదవి రేసులో మొదటిగా టిడిపి అధిష్టానం ఈమె పేరును ఖరారు చేసి భీ ఫారం సైతం ఛైర్మన్ పదవికి అభ్యర్థిగా పంపింది. అయితే ఏమైందో ఏమో తెలియదు కానీ ఆమె అభ్యర్థిత్వాన్ని ఎంఎల్‌ఏ సౌమ్య అంగీకరించలేదు. మెజారిటీ కౌన్సిలర్లు ఆమెను ఛైర్మన్ పదవికి ఒప్పుకోలేదు. సీనియర్ టిడిపి నాయకురాలిగా ఇదే నందిగామ పంచాయితీకి గ్రామంలో ఒకసారి సర్పంచ్‌గా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారు. రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత నందిగామ పురపాలక సంఘంలో రెండు సార్లు పోటీ చేసి విజయం సాధించారు. మొదట సారి ఛైర్మన్ పదవి బిసి కావడంతో ఛైర్మన్ పదవికి అవకాశం లేకుండా పోయింది. 2021లో జరిగిన ఎన్నికల్లో స్వర్ణలత ఛైర్మన్ పదవి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. పదవి, మెజారిటీ కౌన్సిలర్లను సాధించి అధికారం కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ కౌన్సిల్‌లో ఫ్లోర్ లీడర్‌గా పనిచేసి అధికార వైసిపికి ధీటుగా పనిచేశారు. అనంతరం ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె వంతు ఎంఎల్‌ఏ సౌమ్య వెంట ఉంటూ ప్రచారం జోరుగా చేశారు. పార్టీ కోసం ఇంత చేసిన ఎందుకు ఈమెకు చివరిలో (14 నెలలు మాత్రమే ఛైర్మన్ పదవికి సమయం ఉంది, ఆ తరువాత సాధారణ ఎన్నికలు జరుగుతాయి) అయినా ఛైర్మన్ పదవి దక్కలేదో అని పట్టణ ప్రజలు ఎవరికి తోచిన విధంగా వారు చర్చించుకుంటున్నారు.

భద్రతపై డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

మండలంలోని బూదవాడ గ్రామంలో గల అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారంలో బుధవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం కోసం ప్రతి డ్రైవర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాహనాల ట్రాఫిక్ రూల్స్ ని తప్పక పాటించాలన్నారు. లారీలకు, ట్రక్కులు, ట్యాంకర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని కాగితాలు ఫోర్స్ లో ఉంచుకోవాలని మరియు ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్నెస్ ని సైతం ఫోర్స్ లో ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన అన్నారు. అతివేగంగా వాహనాలు నడప వద్దని, పరిమితికి మించి సరుకులను లోడింగ్ చేయవద్దని ఆయన అన్నారు. మైనర్లకు నడపడానికి వాహనాల ఇవ్వడం చట్ట రీత్యా నేరమని అన్నారు. కుటుంబ భాద్యతలలో భాగంగా సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతాను పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంవిఐ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఆలాం, షరత్ చంద్ర, అల్ట్రా టెక్ సిమెంట్ యూనిట్ హెడ్ శివరాజు, అల్ట్రా టెక్ హెడ్ సౌరవ్ గంగూలీ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ-అమరావతి బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రయాణికులు ప్రజల కోరిక మేరకు నాగాయలంక నుండి రాజధాని అమరావతి హైకోర్టు, వైకుంఠపురం టెంపుల్‌కు కొత్త బస్ సర్వీసును ఇటీవల అవనిగడ్డ డిపో నుండి ప్రారంభించినందున ఆ ప్రాంతానికి వెళ్లి ప్రయాణికులు బస్సును ఆదరించాలని డిపో మేనేజర్ కే హనుమంతరావు కోరారు. బస్ సర్వీసు ప్రారంభించి 15 రోజులు అయిందని అయితే ఆ సర్వీస్కు ఆదాయం తక్కువగా వస్తున్నదని ఇప్పటికి ఈ సర్వీస్ నకు బస్సులో గల 50 సీట్లు కు గాను 19 సీట్లు మాత్రమే నిండుతున్నాయన్నారు. అందులో కూడా అవనిగడ్డ విజయవాడ మధ్యనే ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని వాటిలో కూడా ఇతర ప్రాంతాలు వైకుంఠపురానికి వెళుతున్న ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉన్నందున ఈ సర్వీస్నకు కిలోమీటర్ కు 40 రూపాయలు ఆదాయం రావాల్సి ఉండగా కేవలం 18 రూపాయలు మాత్రమే వస్తుందన్నారు. అందువల్ల ప్రయాణికులు ఈ సర్వీస్ను సద్వినియోగం చేసుకొని ఆదరించాలని కోరారు.



విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి-కంకిపాడు : ఇటీవల పటమట కేబీసీ జడ్పి ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-14 బాలబాలికల సెపక్ తక్రా పోటీలో రాష్ట్ర బాలికల జట్టు విజయం సాధించింది. ఐదుగురు సభ్యులు ఉన్న ఆ జట్టులో ముగ్గురు పటమట హైస్కూల్, కానూరు గ్రామానికి చెందినవారు ఉండడంపట్ల కాంగ్రెస్ పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త మురళీమోహన్ విద్యార్థినీలకు అభినందనలు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులైన ఊల కావ్య, కంది లావణ్య, మొహమ్మద్ రెహెనుమా, వ్యాయామ ఉపాధ్యాయులు సింహాద్రి రమేష్‌లను అభినందించారు. కృష్ణాజిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ ముస్తాక్, పామర్రు నియోజక వర్గ కోఆర్డినేటర్ ముప్పా మోహన్ రావు మరియు వెలిసలా సుబ్రహ్మణ్య పాల్గొన్నారు.

లలితాదేవికి ఘన నివాళి

మచిలీపట్నం : పేదలకు అండగా కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతూనే ఉంటారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ అన్నారు. స్థానిక భాస్కరపురంలో సిపిఐ నాయకురాలు దేవభక్తుని నిర్మల అధ్యక్షతన మోదుమూడి లలితాదేవి 27వ వర్ధంతి సభ బుధవారం జరిగింది. ఈ సభలో అక్కినేని వనజ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకురాలుగా లలితాదేవి చేసిన సేవ చాలా గొప్పదని అభివర్ణించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావాలతో నడుస్తోందని, 2014 నుంచి బిజెపి కేంద్రంలో ఉండి అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లను అదుపుచేయలేక పోయారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పెనుమెత్స దుర్గ భవాని పాల్గొన్నారు.

ముగిసిన గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న మండలి వెంకట్రామ్

ప్రజాశక్తి-ఘంటసాల : విద్యార్థులు క్రీడల్లో రాణించి మానసిక శారీరక వికాసం పొందాలని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఘంట సాల మండలం గోగినేనిపాలెం ఎన్.జీ.రంగా జడ్పీ హైస్కూలులో కష్ణాజిల్లా సెకండరీ స్కూల్ 84వ గ్రిగ్ మెమోరియల్ ఆటల క్రీడల పోటీల బహుమతి ప్రధానోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన వెంకట్రామ్ మాట్లాడుతూ 84 ఏళ్ళుగా గ్రిగ్ మెమోరియల్ ఆటల, క్రీడలు పోటీలు పాఠశాల స్థాయిలోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీసి వారిని ఉత్తమ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే వేదికగా నిలుస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా బాలుర సెంట్రల్ జోన్ కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, షార్ట్ బాల్, బాల్ బాడ్మింటన్, టెన్నికాయిట్, త్రోబాల్, బాడ్మింటన్, చెస్ సీనియర్, జూనియర్ విభాగాల్లో ప్రధమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు మండలి వెంకట్రామ్, వెటరన్ టెన్నిస్ ఆస్ట్రేలియా టోర్ని విజేత, అంతర్జాతీయ లాన్ టెన్నిస్ కోచ్, అంతర్జాతీయ టెన్నిస్ ప్లేయర్ అన్నే రత్నాకరరావు, అంతర్జాతీయ కోకో రిఫరీ మడక ప్రసాద్ దాతల సహకారంతో ట్రోఫీలు, మెమెంటోలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు బహుకరించారు. ఎన్ఆర్ఐ పిన్నమనేని లెనిన్, ఘట్టమనేని బాబూరావు, గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, పరుచూరి సుభాష్ చంద్రబోస్, మరికొందరు దాతల ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ పోటీలను సెంట్రల్ జోన్ కార్యదర్శి గరికపాటి మారుతీ, సబ్ జోన్ చైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, పీఈటీ కొడాలి మాసిలామణి పాల్గొన్నారు.

తల్లి పేరుతో ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలి

ప్రజాశక్తి-గన్నవరం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలని పవర్ గ్రిడ్ సీనియర్ జనరల్ మేనేజర్ కే నాగమోహన్రావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లనపల్లిలో విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని గ్రంథాలయానికి పుస్తకాలను బహుకరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహిస్తున్న పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రశంసించి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నుండి వారి ఉన్నత విద్యకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



మొక్కలు నాటుతున్న దృశ్యం

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేఎస్ జగదీశ్వర్ రావు, ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి పి అనిల్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ప్రతిభా విద్యాలయం కరస్పాండెంట్ గోపిశెట్టి శ్రీనివాసరావు కుటుంబీకులను బుధవారం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ నాయకులు, కరస్పాండెంట్‌లు పరామర్శించారు. ప్రతిభ విద్యాలయం స్థాపించి కొన్నేళ్లగా నిర్వహిస్తున్న ఎంతోమంది విద్యార్థుల ఉన్నత స్థాయికి కరస్పాండెంట్ శ్రీనివాసరావు చేసిన కషి వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జిల్లా అధ్యక్షులు అర్జా ప్రసాద్, సింగంశెట్టి ఆది నారాయణ, కోశాధికారి లంకపల్లి శ్రీనివాస్, అర్జా వెంకటేశ్వరారావు, మసిముక్కు నరసింహ, మసి ముక్కు నాగరాజు, మిత్రులు పాల్గొన్నారు.





బడ్జెట్ ప్రతులు దహనం

ప్రజాశక్తి - గుడివాడ: కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, సీఐటీయూల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. స్థానిక ఆర్‌డివో కార్యాలయం ఎదురుగా రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి, గౌరి శెట్టి నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, టి.లక్ష్మణరావు, వై.నరసింహా రావు, కళ్ళంవెంకటేశ్వరరావు, ఒడుగు గంగాధర్, తదితరులు మాట్లాడుతూ సామాన్యుల పై భారాలు వేసిన ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలివ్వటం దుర్మార్గమన్నారు. వామపక్షాలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ బడ్జెట్ ను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్

లక్ష్మణరావు గెలుపునకు కృషి చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కంకిపాడు : కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు విజయం కోసం అన్ని ప్రజా సంఘాలు ఒక్కటిగా నిలబడి పోరాడాలని యుటీఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ అన్నారు. లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ కంకిపాడులో బస్టాండు వెనక గల ఎంఎన్‌బిఆర్ భవనంలో ప్రజా సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మనోహర్ మాట్లాడుతూ శాసన మండలిలో ప్రజా సమస్యలు ప్రస్తావించి సమస్యలకు పరిష్కారం దిశగా పోరాటం చేసేది పిడిఎఫ్ ఎమ్మెల్సీ సభ్యులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఫ్ జిల్లా కార్యదర్శి పీవీ రమణ, కంకిపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు బుచ్చయ్య బాబు, శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, కంకిపాడు మండల కార్యదర్శి టి నరేష్, ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి జి చిట్టి కుమారి తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : రెండు రోజుల క్రితం గుండె నొప్పితో మతి చెందిన మెకానిక్ అవనిగడ్డ వెంకటేశ్వరరావు కుటుంబానికి ఎంపీపీ తుంగల సుమతీదేవి రూ 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అవనిగడ్డ బ్రహ్మయ్య సోదరుడైన వెంకటేశ్వరరావు ఆకస్మిక మరణం పట్ల సుమతి దేవి విచారం వ్యక్తం చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ నగదు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు అవనిగడ్డ స్వర్ణకుమారి, బీసీ సంఘాల నాయకులు అవనిగడ్డ శ్రీనివాస్, అవనిగడ్డ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



నగదు సహాయం అందజేస్తున్న ఎంపీపీ సుమతీదేవి

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



నాగపుట్టలో పాలు పోస్తున్న కృష్ణా జిల్లా కలెక్టర్ దంపతులు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సతీసమేతంగా స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో కలెక్టర్ బాలాజీ దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, కొమ్మూరి ఫణి కుమార్ శర్మ, ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, పూజారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్న అనంతరం బాలాజీ దంపతులు స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వేద విద్వత్ సభలో కలెక్టర్ దంపతులు పాల్గొనగా, మేరీ స్టెల్లా కళాశాలలో సంస్కృతం పండితునిగా విధులు నిర్వహిస్తున్న దూళ్లిపాల్ల రామకష్ణ వేదాల ప్రాముఖ్యత, ఆవశ్యకతలతో పాటు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ విశిష్టతలను కలెక్టర్ కు విపులంగా వివరించారు. బాలాజీ దంపతులను కార్యనిర్వాహణాధికారి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, ప్రసాదాలు, జ్ఞప్తికగా చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణ, ఆలయ సూపర్నెండెంట్ అచ్యుత మధుసూదనరావు, బొప్పన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ఎంపి చిన్ని

కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు ఎంపి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో పాటు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సహచర ఎంపీలతో కలిసి బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించటంతో పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిమను బహూకరించారు. అనంతరం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంత్రి నారా లోకేష్, ఎంపిలతో రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేయడానికి సంబంధించిన అనేక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గత పాలకుల అనాలోచిత విధానాలతో లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అండగా ఉంటూ రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర భారీ పరిశ్రమ, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపి గంటి హరీష్ మాధుర్, ఎంపి బస్తిపాటి నాగరాజు, బిజెపి ఎంపి సీఎం రమేష్, రాజ్యసభ ఎంపి సానా సతీష్ పాల్గొన్నారు.

తొలి ప్రాధాన్యతా ఓటుపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - విజయవాడ : సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. దీనికి ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుణపాటి దీపక్ రెడ్డి జనసేన సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ హాజరయ్యారు. ముందుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముందుగా బొండా ఉమ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా)ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 17,224 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, ఓటు నమోదు చేయించటం ఎంత ముఖ్యమో, ఆ ఓటర్ పోలింగ్ బూత్‌కి వెళ్లి ఓటు వేసేలా కూడా చూడటం అంతకంటే ముఖ్యమన్నారు.



ఎన్నికల ప్రచార కరపత్రాల ఆవిష్కరణలో కార్యక్రమంలో హాజరైన ఎంఎల్ఎ బొండా ఉమా, ఆలపాటి, తదితరులు

టెన్త్ మోడల్ పరీక్షను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పదోతరగతి మోడల్ పరీక్ష పేపర్‌ను పట్టణంలోని విశ్వభారతి డిగ్రీ కళాశాలలో విశ్వభారతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జిల్లా తిరుపతిరావు, జిల్లా అధ్యక్షుడు జి.గోపి నాయక్, ప్రణయ్ జాహిదా చేతులు మీదగా బుధవారం విడుదల చేశారు. అనంతరం పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయిక్, ప్రణయ్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం 'ప్రజ్ఞా వికాసం 'పేరుతో మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము నిర్వహిస్తున్న పరీక్షలో పదోతరగతి విద్యార్థులు పాల్గొంటారని ఈ పరీక్షకు విద్యార్థులు హాజరవడం వల్ల విద్యార్థుల్లో పరీక్షలు భయాన్ని పోగొట్టి మనోధైర్యాన్ని నిలిపేందుకు ప్రజ్ఞావికాసం పుస్తకం దోహదం చేస్తుందని అన్నారు. ప్రముఖ విద్యావేత్త, కృష్ణా, గుంటూరు గ్యాడ్యుయేట్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు పర్యవేక్షణలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కమిటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పరీక్ష 'ప్రజ్ఞావికాసం' 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగమని అన్నారు. ఈ పరీక్ష 10వ తరగతి సిలబస్ నుండి 100 మార్కులకు పరీక్ష ఉంటుందని అన్నారు. ఈ పరీక్ష తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో ఉంటుందని, సబ్జెక్ట్ వారీగా లెక్కలు –



మోడల్ పరీక్షా పత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

20, ఎన్ఎస్ – 10, పిఎస్ – 10, ఇంగ్లీషు –20 , తెలుగు – 10, హిందీ 10, సోషల్ –20 మార్కులకు పేపరు తయారు చేస్తున్నామని అన్నారు. ఈ పరీక్ష 1 మార్కు ప్రశ్నాపద్ధతిలో ప్రశ్నలు, బబ్లింగ్ పద్ధతిలో షీట్ జవాబు పత్రం ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ ప్రజ్ఞావికాసం పరీక్షలలో పాల్గొన్న వారికి మంచి మార్కులకు నాంది కావాలని (యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీలు సంయుక్తంగా విజ్ఞప్తి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జాహిద, విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : అనునిత్యం ప్రజా సమస్యలపై నిరంతరం పని చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు పట్ట భద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా సంఘాల నాయకులు బుధవారం తిరువూరు పట్టణంలో వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలోని ఉపాధ్యాయులను, తిరువూరు కోర్టు పరిధిలోని న్యాయవాదులను, ఉద్యోగులను ఓట్లను అభ్యర్థించారు. అఖిలభారత న్యాయవాదుల సంఘం జిల్లా నాయకులు ఏం.నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు అంగన్వాడీ స్కీం వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం లక్ష్మణరావును గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి నీతి నిజాయితీతో, నిబద్ధతతో లక్ష్మణరావు పనిచేస్తున్నారని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తున్నారని చెప్పారు. అనేక సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తున్న లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నాగేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పసుపులేటి సీనయ్య, పాకాల రామకృష్ణ, బలగాని వెంకటేశ్వరరావు ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కృష్ణా గుంటూరు జిల్లాల పట్టపద్దుల నియోజకవర్గంలో ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపక పెన్షనర్లు



తిరువూరులో ప్రచారం చేస్తున్న దృశ్యం



కంచికచర్లలో ప్రచారం

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మిక కర్షక ప్రజాసంఘాలు బలపరిచిన కేయస్ లక్ష్మణరావును గెలిపించాలని మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని బుధవారం కంచికచర్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎఎంసి షాపుల వేలం రద్దు

ప్రజాశక్తి - నందిగామ : ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ దృష్ట్యా ఈ నెల 6న నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చెందిన షాపుల వేలం పాటలు రద్దు చేస్తున్నట్లు నందిగామ ఎఎంసి కార్యదర్శి వెంకటేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 65వ నంబరు జాతీయ రహదారి అభిముఖంగా ఉన్న 12 షాపులకు నిర్వహించనున్న వేలం పాటలు రద్దు చేసినట్లు తెలిపారు. మరల వేలం పాటలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఎమ్ఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆర్థిక సహకారంతో విస్సన్నపేట మండలంలోని స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బిసిహెచ్‌వి. సూర్యనారాయణ మాట్లాడుతూ పదో తరగతి మెటీరియల్‌ని ఉపయోగించుకొని అందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చంటిబాబు, ఎ.మురళీకృష్ణ, కె.రంగ, వి.వెంకటేశ్వరరావు, డి.రాంబాబు, సిహెచ్.లక్ష్మయ్య, జి.చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.నాగరాజు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఇతర యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



'వి నంబర్ రక్షక్' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి, మహా కుంభ్‌లో విడిపోయిన యాత్రికులను తిరిగి కలిపేందుకు వి నంబర్ రక్షక్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అవనీష్ తెలిపారు. నగరంలోని వి స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. తమ వారిని కోల్పోయినట్లు, లేదా వారితో సంబంధాలు తెగిపోయినట్లు లేదా వెనుకబడిపోయినట్లు భావించకుండా చూసుకోవడానికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. వ్యక్తిగత అత్యవసర సంప్రదింపు నంబర్‌లతో చెక్కబడిన రుద్రాక్ష తులసి బ్రాస్‌లెట్‌లను అందిస్తోందన్నారు. సమీప ప్రాంతాలకు సమీపంలో ఉన్న ప్రముఖ ప్రాంతంలో వి నంబర్ రక్షక్ బూత్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం యాత్రికులు మొబైల్ ఫోన్‌లు లేదా ఇంటర్నెట్ కనెక్టివిటీపై ఆధారపడకుండా తిరిగి కనెక్ట్ అయ్యే నమ్మకమైన మాధ్యమాన్ని కలిగి ఉండటానికి వీలు కల్పిస్తుందని వి చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అవనీష్ ఖోస్లా పేర్కొన్నారు.

నేటి నుండి హోమ్ లోన్ మేళా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ నెల 7,8 తేదీ లలో నగరంలోని హోటల్ వివంతలో హోంలోన్ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు బ్యాంక్ ఎ.జి.ఎం ఎం.శ్రీనివాసరావు తెలిపారు. నగరంలోని బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. దేశంలోనే రెండోడవ అతి పెద్ద జాతీయ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ అన్నారు. దేశ వ్యాప్తంగా హోంలోన్ ఎక్స్‌పో జరుగుతుందని అందులో భాగంగానే విజయవాడలో కూడా జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుం దని అన్నారు. ఈ ఎక్స్‌పోలో పెద్ద సంఖ్యలో నిర్మాణ సంస్థలు పాల్గొంటాయని తెలిపారు.

బజాజ్ ఫిన్‌సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి బజాజ్ ఫిన్‌సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్‌ను లాంచ్ చేస్తున్నట్లు సంస్థ ఏరియా ఇన్చార్జి కౌశిక్ తెలిపారు. నగరంలోని ఎంజి రోడ్డులో గల సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇది లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్ అని తెలిపారు. ఫండ్ సబ్‌స్క్రిప్షన్ కోసం ఈనెల 6న తెరవబడి, 20వ తేదీన ముగుస్తుందని, . బజాజ్ ఫిన్‌సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్ విరుద్ధమైన వ్యూహాన్ని ఉపయోగిస్తుందని అన్నారు. ఆర్థిక, వ్యాపార చక్రాలు, తాత్కాలిక వ్యాపార అంతరాయాలు, టర్న్‌అరౌండ్ స్టోరీలు, తక్కువ అంచనా వేయబడిన వృద్ధి డ్రైవర్‌లు అందించే ధరల అసమర్థత, పెట్టుబడి అవకాశాలను గుర్తించడానికి ఫండ్ మేనేజర్లు మార్కెట్ ట్రెండ్‌లు, సెంటిమెంట్‌లను అనుసరిస్తారని తెలిపారు. ఈ ఫండ్ పెద్ద, మధ్య, చిన్న కంపెనీల మధ్య సమతూకమైన పెట్టుబడుల మిశ్రమాన్ని నిర్వహిస్తూ, వైవిధ్యభరితమైన, చక్కని పోర్ట్‌ఫోలియోను నిర్ధారిస్తుందని తెలిపారు.